విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 21, సెప్టెంబరు -2025 8 పేజీలు

నలుగురి ప్రాణాలను బలి తీసుకున్న డ్రైనేజీ కాలువలు

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీ కాలువలు పొంగి పొర్లడంతో నలుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఎస్ఎన్ కాలనీలో నివాసం ఉన్న షేక్.మునీరా, ఆమె కుమారుడు ఇలియాస్ లు కాలువలో కొట్టుకుపోతుండగా గణేష్ అనే యువకుడు వారిని రక్షించేందుకు నీటిలో దిగడంతో ముగ్గురు కొట్టుకుపోయి మరణించారు. మరణించిన తల్లి బిడ్డ రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ పకీరపల్లెకు చెందిన వారు. పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో గొర్ల ముదివేడు గ్రామం అరవాండ్లపల్లెకు చెందిన యామిని వరద నీటిలో కొట్టుకుపోయింది. పాఠశాల ముగించుకుని విద్యార్థులను తీసుకెళుతున్న ఆటోలోకి వరద నీరు చేరడంతో భయాందోళన గురైన పిల్లలు ఆటోలో నుంచి దిగేశారు. ఈ సమయంలో యామిని నీటిలో కొట్టుకు పోయింది. వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా శనివారం ఉదయం 8:30 గంటలకు పాత రాయచోటి బ్రిడ్జి వద్ద శవమై కనిపిం చింది. మృతిచెందిన వీరిని వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి నివాళులర్పించారు. బాధ్యత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి

దిశా చైర్ పర్సన్, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు పేదలకు సక్రమంగా అందించేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కడప పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో దిశా చైర్పర్సన్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా, కడప నగర మేయర్ సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.... దిశా కమిటీ సమీక్ష సమావేశం జిల్లాలో రెండవసారి నిర్వహించడం జరుగుతోందన్నారు. దిశా కమిటీ సుపరిపాలనతో ముందడుగు వేయడానికి కీలకమైన అంశం అని, దీని ద్వారా దేశంలోని ప్రతి గ్రామాన్ని సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు పర్యవేక్షించేలా చేస్తుందన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మానిటరింగ్ చేయడం కోసం ఈ దిశ కమిటీ ఏర్పాటు అయిందని ఈ పథకాలలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి వాటిని ప్రజలకు చేరవేయాలని ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు అయిందని తెలిపారు. జిల్లాలో ఉల్లి రైతులకు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయని, ఉల్లి మార్కెటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం

2 లో

బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి మండపల్లి

మృతుల కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన
మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల తక్షణ సాయం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటిలో వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. నిన్న రాత్రి భారీ వర్షాల కారణంగా గల్లంతైన బాలిక యామిని కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. ఎస్.ఎస్.పురంలో మృత్యువాతపడిన ముగ్గురు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని ప్రకటించారు. మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా తక్షణ సహాయం కోసం రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం ఎల్లప్పుడూ జాగ్రత్తగా పనిచేయాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు. అధికారిక కార్యక్రమాలు రద్దు చేసుకుని హుటాహుటిన రాయచోటి చేరుకుని బాధితులను పరామర్శించనున్నట్లు మంత్రి మండిపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఆర్డీవో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి :సీపీఐ

రాయచోటి గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను కారణంగా డ్రైనేజీ నీటిలో పడి కొట్టకపోయినా కుటుంబాలకు ప్రభుత్వం నుండి రూ.25 లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలని, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని గ్రేడ్ వన్, మున్సిపాలిటీ గా అప్గ్రేడ్ చేసి అభివృద్ధి చేస్తున్నామని, నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్ద బహిరంగ సభ పెట్టి రూ.3000 కోట్ల నిధులు ప్రకటించారు, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు,

2 లో

ఆరోగ్య జిల్లా.. అందరి బాధ్యత.. కలెక్టర్ డా. శ్రీ ధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం కడప కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ "స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. హరిత కడప సాధన కోసం జిల్లాలోని కడప నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను

2 లో

భారీ వర్షాలతో ప్రాణ నష్టం కలగకుండా చూడాలి-కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లె రాజంపేట సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలతో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలో అత్యధిక వర్షపాతం వల్ల పొంగి ఉన్న వాగులు వంకలు దగ్గరికి ప్రజలుకోకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల వల్ల తెగిపోయే రహదారుల దగ్గర, కల్వతుల దగ్గర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను వెంటనే నిలిపివేయాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ఫార్మర్లు ఎలక్ట్రిక్ వైర్లపై దృష్టి సారించాలన్నారు. వెల్ఫేర్ హాస్టళ్లు, పాఠశాలలపై దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు కలిగే అనారోగ్య ఇబ్బందులు దృష్ట్యా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను వినియోగించుకొని తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి కొడుకు మృతితో ఫకీర్ పల్లెలో విషాదఛాయలు

విశాలాంధ్ర - రామాపురం : రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రామాపురం మండలం పక్కీర్ పల్లి కు చెందిన షేక్ మున్నీర (27) ఆమె కుమారుడు ఇలియాస్ (8)లు మృతి చెందారు. శనివారం తల్లి కొడుకులను స్వగ్రాహానికి తీసుకొని వచ్చారు పక్కీర్ పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలు అన్న మస్తాన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్టణంలోనే ఎస్ఎన్ కాలనీలో నివాసం ఉంటున్న మస్తాన్ చెల్లెలు షేక్ మునీరకు రామాపురం మండలం చిట్లూరు గ్రామం పక్కిరుపల్లికి చెందిన మౌలానితో గత 15 సంవత్సరం క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దబ్బాయి మహమ్మద్ సైపూ రెండు అబ్బాయి ఇలియాజ్‌లు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో 18నెలలు గా ఆమె పుట్టింటికి రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీకి వెళ్ళింది. అక్కడ కూలి పని చేసుకుంటూ తన బిడ్డలను పోషిస్తూ జీవనం సాగిస్తూ ఉండేది మృతురాలి భర్త. మౌలాని పకీరుపల్లిలోనే ఉండి తన తల్లిదండ్రులను చూసుకుంటూ లారీకి క్లినర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రిలో కురిసిన భారీ వర్షానికి ఇంటికి నడుచుకుంటూ వస్తూ ఉండగా ఇలియాజ్ తన చిన్న కొడుకు కాలుజారి కాలవలో పడిపోగా. అబ్బాయిని కాపాడబోయి ఆమె కూడా నీళ్లలో కొట్టుకొని పోయింది. ఈ సంఘటనలో తల్లి కొడుకు ఇద్దరు మృతి చెందారు. శనివారం ఉదయం

2 లో

ఆరోగ్య జిల్లా.. అందరి బాధ్యత.. కలెక్టర్ డా. శ్రీ ధర్ చెరుకూరి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని బ్లాకుల వద్ద ఆయా శాఖల అధికారులు, సిబ్బంది స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీలు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని తెలిపారు. అందుకు స్పందనగా.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఉల్లి సాగులో ఉందన్నారు. మన జిల్లాలో పండే ఉల్లి పంటను పూర్తిస్థాయిలో విదేశాలకు ఎగుమతులు చేసుకోవడం జరుగుతుంది. కడప నగరంలో 21 వేల ముంది పేదలకు హౌసింగ్ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అయితే.. ఇంతవరకు గృహ నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయని.. ఎక్కడ లోపం ఉందని కడప నగర మేయర్ సురేష్ బాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయి వాటిలో లోపాలు ఉంటే ఏ విధంగా సరిదిద్దుకొని వాటిని పరిష్కరించుకోవాలన్నది ప్రజలకు అందించాలని ఈ కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ...ప్రజలకు అవసరమైన ఉపయోగపడే పనులను అనుమతులను సత్వరం పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారుకు బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులు,,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీ చైర్మన్,ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి మండపల్లి

(మొదటి పేజీ తరువాయి)

అండర్ డ్రైనేజీ వ్యవస్థ గాని కాలువల పూడికలు రోడ్ల వెడల్పు చేయకపోవడంతో చిన్నపాటి వర్షం పడిన వీధులు మురికి కుంటలా మారిపోతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ అనేక దపాలుగా పోరాటాలు నిర్వహించిన పాలకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు. ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల వెడల్పు, ఆక్రమణకు గురైన, డ్రైనేజీ కాలువలు, మాండవ్య నది ఆక్రమణలు తొలగించి, రక్షణ గోడ నిర్మించాలన్నారు, తక్షణం మృతుల కుటుంబాలను ఆదుకొని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తల్లి కొడుకు మృతితో ఫకీర్ పల్లెలో విషాదఛాయలు

మృతదేహాలను భర్త స్వగ్రామమైన పక్కిర పల్లెకు తీసుకుని వచ్చారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మృతురాలు కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శలు.

రాయచోటి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతినిధి మున్నూర్ భాష ఎలియా భాషలు. వారి అంత్యక్రియలకు 10వేల రూపాయలు నగదును ఆర్థిక సాయం కుటుంబానికి అందజేసి పరామర్శించారు.అనంతరం రామాపురం మండల సరస్వతి పల్లి సింగిల్ విండ అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి వారి అంత్యక్రియలకు రూ.5.000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్న కృష్ణారెడ్డి దేవదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన ఇద్దరు పిల్లలు..గంటలోనే ఆచూకి..

విశాలాంధ్ర-కడప:కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఇద్దరు బాలురను కేవలం గంటలోనే గుర్తించి శభాష్..పోలీస్ అని ప్రజల మన్ననలు అందుకున్నారు. కడప తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని ఐ.టి.ఐ సర్కిల్ వద్ద ఉన్న సాయిబాబా స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు టి. కౌశిక్ కుమార్ రెడ్డి, ఎస్.ప్రణయ సాయి రెడ్డి లు ఇద్దరు స్నేహితులు. 19.09.2025 న శుక్రవారం మధ్యాహ్నం 1:28 గంటలకు స్కూల్ నుండి వెళ్లిపోయినట్లు, ఎంత వెదికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం శుక్రవారం సాయంత్రం తాలూకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప వివరించారు. ఫిర్యాదు వచ్చిన తక్షణమే జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఆచూకీ కోసం పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి నగరం నలుమూలల గాలింపు చర్యలు చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నగరంలోని సి.సి టివి దృశ్యాలను సేకరించారు. స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థుల కదలికలను క్రమ పద్దతిలో విశ్లేషించారు. కీలకమైన ఆధారాలను సేకరించి కేవలం గంట వ్యవధిలోనే విద్యార్థులను తిరుపతి రైల్వే స్టేషన్ లో ఉన్నట్లు గుర్తించారు. పోలీస్ సిబ్బందిని తక్షణమే తిరుపతి రైల్వే స్టేషన్ కు పంపి

విద్యార్థులను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.

అభినందించిన ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

తప్పిపోయిన ఇద్దరు బాలురను అతి కొద్ది సమయంలోనే శ్రమించి, గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప, ఎస్.ఐ తాయార్ హుస్సేన్, సిబ్బందిని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ అభినందించారు.

వైవియూలో క్యాంపస్ డ్రైవ్...19మందికి ఉద్యోగాలు

రూ..3 నుంచి రూ. తొమ్మిది లక్షల వార్షిక వేతనంతో నియామకం

నియామకపు పత్రాలను అందజేసిన వైవియూ వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ప్లేస్ మెంట్ రైరెక్టర్ ఆచార్య విజయభారతి ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన క్యూ- స్పైడర్ కంపెనీవారు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్స్, ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు 80 మంది హాజరయ్యారు. బెంగళూరు క్యూ- స్పైడర్ కంపెనీ ప్రతినిధులు ఐశ్వర్య, అరుణిమ లు అభ్యర్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన 19 మందిని ప్రోగ్రామింగ్ డెవలపర్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు నియామకపు పత్రాలను అందజేశారు. పీజీ చదువుతూ ఉండగానే రూ.3 నుంచి 9 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు పొందడం ప్రశంసనీయమని వారి అభినందించారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయభారతి ప్రత్యేక శ్రద్ధను ప్రశంసించారు. కులసచివులు ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ ఉద్యోగార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ కే లలిత, డాక్టర్ రెడ్డయ్య, డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేకపోతున్న వైసిపి నేతలు

విశాలాంధ్రమదనపల్లె : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంటే వైసిపి నాయకులు ఓర్వలేక పోతున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను చూసి ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. ఇటీవల మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై నానా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. నాబార్డ్ రుణాలను దుర్వినియోగం చేసి, మదనపల్లి మెడికల్ కళాశాల సందర్శనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి నాయకులు వేల కోట్లు దోచేశారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పిపిపి విధానం అందరికీ ఆమోదయోగ్యమైందని, ఈ పద్ధతిలో మెడికల్ కళాశాలను పూర్తిచేసి ప్రభుత్వ అజమాయిషీలోనే వాటి నిర్వహణ ఉంటుందన్నారు.

విలువలతో కూడిన రాజకీయాలే జనసేన లక్ష్యం

విశాలాంధ్ర-మదనపల్లె :పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని, విలువలతో కూడిన రాజకీయాలే జనసేన పార్టీ లక్ష్యమని ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ స్పష్టం చేశారు. శనివారం ఎం.జి.గ్రాండ్స్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని, 10 ఏళ్లుగా జనసేన పార్టీలో పనిచేస్తున్న తనకు పార్టీలో అనేక బాధ్యతలు అప్పగించి, అధినేత పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పించారన్నారు. ఏపీఐఐసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కువైట్‌లో ఇబ్బందులు పడుతున్న బాధితురాలు

విశాలాంధ్ర-సుండుపల్లె :అన్నమయ్య జిల్లా టి సుండుపల్లి మండలం చెన్నంశెట్టిపల్లెకు చెందిన చెన్నంశెట్టి వీరాంజనేయులు భార్య జయశ్రీ బతుకుదెరువు ఏజెంట్ ద్వారా నాలుగు నెలల క్రితం కువైట్ వెళ్ళగా కువైట్ ఇంట్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆమె సెల్ఫీ వీడియో ద్వారా వాట్సాప్ గ్రూప్ లో షేర్ చేసి నన్ను ఇండియాకి రప్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ కు ఆమె ప్రాధేయపడుతోంది.

కళ్ళుండి చూడలేని కబోదులారా.. ఎంత అభివృద్ధి చెందిందో చూడండి.

టిడిపి నాయకులకు వైఎస్ఆర్ సీపీ నాయకులు సవాల్

విశాలాంధ్ర - పులివెందుల : నిర్మాణం లో ఉన్న సిటీమాల్న ను చూసి కూడా కల్లుండి కబోదులా ఈ కూటమి ప్రభుత్వ నాయకులకు ఉన్నట్లుందని పులివెందుల వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకట రామిరెడ్డికి సూచించారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా కూడా ఒక్క ఇటుక కూడ నిధులు ఇవ్వని ప్రభుత్వంలో పులివెందుల టీడీపీ నాయకులు ఉండటం సిగ్గుచేటు అని అంబకపల్లి నారాయణ స్వామి, కో ఆప్షన్ చంద్రమౌళి అన్నారు. మాజీ ముఖ్యమంత్రివర్యులుజగన్ మోహన్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదని అసెంబ్లీకి వెళ్లలేదని ఇస్తాను సారంగా మాట్లాడుతున్నారని, దమ్ము ధైర్యం ఉంటే ప్రతిపక్ష హోదా ఇచ్చి చూడండి అసెంబ్లీకి వెళ్తాడో లేదో మా నాయకుడు చూపిసాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజీనామా గురించి కాకుండా, పులివెందుల నడిబొడ్డున శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా టీడీపీ అధికారం లోకి వస్తే పాడా ను కొనసాగిస్తామని మీ ఇన్చార్జ్ బీటెక్ రవి చంద్రబాబు నాయుడు సమక్షంలో చెప్పాడని మరి ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెప్తున్నాడన్నారు. ముందుగా మీ ఇన్చార్జ్ వర్యులు బీటెక్ రవి మాట తప్పిన చంద్రబాబు ను రాజీనామా చేయమని పులివెందుల టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తే బాగుంటుందని హితవు పలికారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ బీసీ విభాగం కన్వీనర్ కార్తీక్, సోషియల్ మీడియా కన్వీనర్ జహీర్ పాల్గొన్నారు.

పర్యవేక్షణాధికారి వారి కార్యాలయం, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కడప

ఆర్.సి.నెం.129/డైట్/టెండరు/జీ2/2025 **తేది: 19.09.2025**

టెండరు ప్రకటన

కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఇన్ పేషంట్లు మరియు డ్యూటీ డాక్టర్లకు, జె.యస్.యస్.కె పేషంట్లు, డైట్ (ఆహారము) సరఫరా చేయుటకు సీల్డు టెండర్లను ఆహ్వానించడమైనది. కాంట్రాక్టు కాలపరిమితి రెండు సంవత్సరములు మాత్రమే. తదుపరి విషయములకు సంబంధించి kadapa.nic.in వెబ్‌సైట్ నందు చూడవలెను.

టెండరు ఫారముల కొరకు రూపాయలు 5,000/- (టెండరు దరఖాస్తు రూ.5 వేలు) సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కడప వారి పేరు మీద డి.డి. చెల్లించి ఈ కార్యాలయము నుండి పొందవచ్చును. (ఆఫీసు పని దినములలో ఉదయము 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు).

1. **టెండరు ఫారములు ఇచ్చు తేదీలు: 22-09-2025 నుంచి 07-10-2025 వరకు.**
2. **టెండరు ఫారములు ఇచ్చు చివరి తేది: 07-10-2025 సాయంత్రం 5:00 గంటల వరకు.**
3. **సీల్డు టెండరు ఫారములు/దరఖాస్తులు స్వీకరించు తేదీలు: 22-09-2025 నుంచి 07-10-2025.**
   (ఆఫీసు పని దినములలో ఉదయము 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పర్యవేక్షణాధికారి వారి కార్యాలయం, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కడప నందు)
4. **సీల్డు టెండర్లు తెరవబడు తేది: 08-10-2025.**
   (జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయము, కడప నందు ఉదయం 11:00 గంటలకు)

ముఖ్య గమనిక: టెండర్లు ఖరారు చేయుటకు మరియు రద్దు చేయుటకు, ఇతర అన్ని విషయముల హక్కులు అన్నియు జాయింట్ కలెక్టర్ వారికి మాత్రమే చెందియున్నది.

సం/- శ్రీమతి అదితి సింగ్ I.A.S.,
జాయింట్ కలెక్టర్, చైర్మన్
డిస్ట్రిక్ట్ డైట్ మేనేజిమెంట్ కమిటీ, వై.యస్.ఆర్. కడప జిల్లా.

పర్యవేక్షణాధికారి,
ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కడప.

మొక్కలు నాటిన అధికారులు

విశాలాంధ్ర-లింగాల: స్వచ్ఛ భారత్-స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో భాగంగా లింగాల కోఆపరేటివ్ సొసైటీ ప్రాంగణంలో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డి.ఎల్.సి.ఓ సత్యానందం, పులివెందుల సబ్ డి.ఎల్.సి.ఓ ఓ. కమల, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసుల రెడ్డి, సి.ఈ.ఓ వినోద్ సొసైటీ అధ్యక్షుడు కే. నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: రెడ్డి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు చైర్మన్ ను నియమించాలని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మేరకు స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్యకు శనివారం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచర్ల సర్వోత్తమ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షలకు పైగా జనాభా కలిగిన రెడ్డి కమ్యూనిటీ విశిష్ట సేవలు అందించిందన్నారు. ప్రభుత్వం రెడ్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అందుకు రెండు కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిరిగిరెడ్డి రఘురామిరెడ్డి, యువజన విభాగపు కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - ముద్దనూరు : స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముద్దనూరు పట్టణాన్ని స్వచ్ఛత పట్టణంగా రూపొందించేందుకు ప్రజలు తోడ్పాటు అందించాలని ఎంపీడీఓ రాధా కృష్ణవేణి తెలిపారు. శనివారం పట్టణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమా లలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ కూడలి వద్ద మానవహారంతో ప్రతిజ్ఞ చేసారు. బాలికల ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వీరభద్రుడు ,ఏపిఓ గంగయ్య,ఏపిఎం అపర్ణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నరసింహులు,హెచ్.ఎం రాజ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

పండుగ పూట కూడా పస్తులేనా...

-చెవిలో పూలు పెట్టుకొని ఏఐటియూసీ వినూత్న నిరసన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందక పోవడంతో దసరా పండగపూట పస్తులు ఉండాల్సిందేనాని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులందరూ వేతనాలు అందకపోవడంతో చెవిలో పూలు పెట్టుకొని వినూత్న నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ కార్మికులకు గత పది రోజులుగా వేతనాలు అవిగో ఇవిగో వేస్తామంటూ స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రచార ఆర్భాటల పై ఉన్న శ్రద్ధ కార్మికుల వేతనాలు చెల్లించడంలో ఎందుకు లేదన్నారు. ఐదు నెలలుగా వేతనాలు అందకపోతే కుటుంబాలు ఎలా గడిచాలని గత 15 నెలల పిఎఫ్ డబ్బులు ఎక్కడికి పోయాయని ఏమయ్యాయని ప్రశ్నించారు. వేంపల్లి మరో తుర్కపల్లి కాకుండా ప్రజా అనారోగ్యానికి పంచాయతీ కార్మికులే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సునీల్ మల్లేష్ బాలాజీ పంచాయతీ యూనియన్ కార్మిక నాయకులు ప్రకాశం బాబు కిషోర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య హైస్కూల్‌లో ముందస్తు దసరా సంబరాలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి చైతన్య హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించారు. చిన్నారులు భక్తి గీతాలు పాడగా, పెద్ద తరగతి విద్యార్థులు వివిధ నృత్యాలు, నాటికలు, స్కిట్స్ ప్రదర్శించారు. ప్రతి ప్రదర్శనలోనూ దసరా పండుగలోని "ధర్మం చెడుపై గెలుస్తుంది" అనే స్ఫూర్తిదాయక సందేశం ప్రతిబింబించింది. చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగలో దాగి ఉన్న ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలను గుర్తుచేశారు. కార్యక్రమంలో పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ నిర్వాహకులు వారికి బహుమతులను అందజేశారు. ఈ ముందస్తు దసరా సంబరాలు విద్యార్థుల్లో ఆనందం నింపడమే కాకుండా, మన సాంప్రదాయాలను, విలువలను గుర్తు చేశాయి.

స్వచ్ఛ పులివెందుల మన బాధ్యత: కమిషనర్

విశాలాంధ్ర-పులివెందుల: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ పులివెందుల మనందరి బాధ్యత అని పులివెందుల మునిసిపల్ కమీషనర్ రాముడు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో ఆకు పచ్చ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వామా కార్యాలయం ప్రాంగణంలో దాదాపు 600 మొక్కలు నాటే కార్యక్రమాన్ని మునిసిపల్ కమీషనర్ రాముడు, మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు ప్రారంభించారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ పులివెందుల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మునిసిపల్ పరిధిలోని రింగ్ రోడ్లు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబెర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు ఖాదర్, రాజశేఖర్ రెడ్డి డ్వామా సిబ్బంది, మునిసిపల్ డి ఈ లు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు సిబ్బంది, సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కార్యోన్ముఖులు కావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. పాత రిమ్స్‌లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు సుధాకర్ బాబు , మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష కడప జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు దళితల పక్షాన నిలబడి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, రాజకీయంగా దళితులకు ఉన్నత పదవులు కల్పించారన్నారు. రానున్న రోజుల్లో మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలియచేసారు. ఇందులో రాష్ట్ర ఎస్సీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు దేవసాని ఆదిత్య రెడ్డి డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పులి సునీల్ బుసిపాటి కిషోర్ చిగురుపాటి త్యాగరాజు మాజీ అధ్యక్షుడు వినోద్ నగర అధ్యక్షుడు కంచుపతి బాబు, దళిత కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రీన్ ఆంధ్ర, స్వచ్ఛత ఈ సేవపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి గ్రామ సచివాలయం కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో, ఎంపిడివో భానుమూర్తి రావు, డిప్యూటీ ఎంపిడివో మొహమ్మద్ రియాజ్ ఉద్దీన్ పర్య పర్య వేక్షణ లో గ్రీన్ ఆంధ్ర, స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలికిరి గ్రామపంచాయతీ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకుర్యాలీగా వెళ్లి మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మనిస్ట్రేటివ్ అధికారి సురేంద్ర బాబు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శంకర్,కార్యదర్శి, అశోక్, హెడ్ మాస్టర్, జయమ్మ, గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, రెడ్డి వారి యోగేష్ రెడ్డి,సచివాలయం సిబ్బంది, అధికారులు, పాల్గొన్నారు.

పచ్చదనంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-చెన్నూరు : పంచా యతీలలో పచ్చదనం పెంపొందించుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబులు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పచ్చదనం పరిశుభ్రతపై స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య, షబ్బీర్ హుస్సేన్, మంజూర్ అహ్మద్, ఏపీవో శైలజ, ఏపిఎం వెంకటసుబ్బయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, శివశంకర్ పారిశుద్ధ్య కార్మికులు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

ఫుడ్ టెక్నాలజీలో గ్రీన్ ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా 'గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ 'కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల పరిసరాలలో మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, ఇంజినీర్ నజ్మా, అధ్యాపకుడు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రదీప్, పి.డి =రాజశేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

లింగాలలో ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఉచిత వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఖాజామౌదిన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సౌజన్య డెర్మటాలజిస్ట్, పావని గైనకాలజిస్ట్, డాక్టర్ గీషిత జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు. శిబిరానికి భారీ ఎత్తున ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.కంటి పరీక్షల కోసం ఒప్తాల్మాలజిస్ట్ రెడ్డన్న , టీబీపై అవగాహన కల్పించడానికి సూపర్వైజర్లు నాగల నాయక్, భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు. లెప్రసీపై డిపిఎంఓ సుబ్బారెడ్డి సమాచారం అందించగా, వెంకటసుబ్బయ్య రక్తదానం ప్రాముఖ్యతపై మాట్లాడారు.

ఐటిఐ చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర -రాజంపేట: సాంకేతిక విద్య ఐటిఐ కోర్స్ చేసినవారికి ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణ రాజు తెలిపారు. శనివారం ఐటిఐ విద్యలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటి వారు ప్రాజెక్టును సిద్ధం చేస్తే ఐటిఐ విద్యార్థులు దానికి రూపకల్పన చేసి సమాజానికి ఉపయోగకరమైన యంత్ర సామాగ్రిని అందజేస్తారన్నారు. ప్రతి కంపెనీలో ఐటిఐ నిపుణుల అవసరం ఎక్కువగా ఉందన్నారు. అనంతరం ఐటిఐ ప్రిన్సిపల్ రామమూర్తి మాట్లాడుతూ శ్రీహరి కోట, డిక్సన్, షిరిడి సాయి ఎలక్ట్రికల్ సంస్థలలో మనవాళ్ల ప్రతిభ చాటుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంటెంట్ ఆది ప్రసాద్, అధ్యాపకులు గంగయ్య, వెంకటేష్, ఉషా, సుబ్బరాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమలాపురంను గ్రామపంచాయతీగా మార్చండి !

ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే చైతన్య..
సమగ్ర నివేదిక కోరిన ఆర్‌డి..
మారిస్తే ప్రజలకు పన్నుల ఊరట



విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన కమలాపురం పట్టణాన్ని గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా గత వైసిపి ప్రభుత్వ హయాంలో మార్పు చేసిన సంగతి విధితమే. ఈ మార్పు కారణంగా తమపై అదనపు పన్నుల భారం పడుతోందని గత సార్వత్రిక ఎన్నికలకు ముందు నగర పంచాయతీ ప్రజలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఆయన తనయుడు చైతన్య రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి ఉన్నారు. అప్పట్లో వారు తాము అధికారంలోకి రాగానే నగర పంచాయతీని తిరిగి గ్రామపంచాయతీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చైతన్య రెడ్డి విజయం సాధించడం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆ మేరకు ఎమ్మెల్యే చైతన్య ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన అనంతపురంలోని పురపాలిక రీజనల్ డైరెక్టర్ (ఆర్‌డి) జి.నాగరాజు నుండి కమలాపురం నగర పంచాయతీ కమిషనర్‌కు నోటిఫికేషన్ (లేఖ) అందింది. అందులో నగర పంచాయతీ వివరాలు, ఆదాయ, వ్యయాలు, వ్యత్యాసాలు ఇతరత్రా వరాలతో సమగ్ర నివేదిక పంపాలని కోరారు. అలాగే నగర పంచాయతీగా వద్దంటూ ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయించారా అంటూ అందుకు సంబంధించిన పూర్తి వివరాలు నివేదికలో పొందుపరచాలని ఆదేశించడం జరిగింది. గ్రామపంచాయతీగా మారితే ప్రజలకు ఆస్తి, నీటి పన్నుల భారం తగ్గినట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. పుత్తా కుటుంబీకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రజాభిష్టాన్ని నెరవేర్చే చర్యలకు శ్రీకారం చుట్టడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛతాహి సేవ-2025

విశాలాంధ్ర -యర్రగుంట్ల : పుర కమిషనర్ శేషఫణి సారథ్యంలో కడప రోడ్డులోని మహేశ్వర నగర్‌లో శనివారం స్వచ్ఛతాహి సేవ-2025 కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా సిటీయులను శుభ్రం చేయడం జరిగింది. అనంతరం ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. విద్యార్థులకు చెట్ల యొక్క ప్రాముఖ్యతను వివరించి, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సచివాలయ శానిటేషన్ ఎన్విరాన్మెంట్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - వల్లూరు : మనమందరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని కడప డివిజనల్ డెవలప్మెంట్ అధికారిని మైతిలి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వల్లూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు పచ్చదనం మొక్కల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం ,డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, ఉపాధి హామీ ఎపిఓ సుధారాణి, పంచాయతీ సెక్రటరీ సుబ్బరాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పప్పు దినుసు పంటల సాగుతో అధిక లాభాలు

విశాలాంధ్ర-రామాపురం : రైతులు నవధాన్యాల పప్పు దినుసు పంటలను సాగు చేయడం వల్ల అదికలాభలు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ సూచించారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ కొండవాండ్లపల్లి సమీపంలో సాగు చేసిన నవధాన్యాల పప్పుదినుసు పంటను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్ గా నమోదు చేసుకోవాలన్నారు నవధాన్యాల పప్పు దినుసు పంటను సాగు చేయడం వల్ల ఒక పంట దెబ్బతిన్న మిగతా పంటల వల్ల రైతుకు నష్టం వాటిల్లదన్నారు రైతులు ప్రకృతి వ్యవసాయంను అనుసరించడం వల్ల భూమి పంటలు ఉత్పాదక శక్తి పెరుగుతుందన్నారు పంట పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడకం వల్ల భూమిలో సూక్ష్మజీవులు పెరిగి పంట ఆరోగ్యంగా ఎదుగుదలకు వ్యాధి నిరోధక శక్తిగా దోహదపడతాయన్నారు మామిడి తోటలో నవధాన్యాల పప్పు దినుసుల సాగు చేసుకోవడం వల్ల మంచి లాభాలు పొందుతున్నారు పంటలను మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మధుకర్ జీవామృతం ను ఎలా తయారు చేసుకోవాలి డెమో రూపంలో రైతులతోచేసి చూపించారు. ఈ కార్యక్రమంలో చిట్లూరు వి ఏ ఏ ఆఫ్రిన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి సుధాకర్ రెడ్డి కదిరినిసా రైతులు పాల్గొన్నారు.

పురవీధుల్లో అధికారుల పర్యటన

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పురపాలికలోని పలు వీధులలో శనివారం అధికారులు పర్యటించారు. మండల తాహసిల్దార్ శోభన్ బాబు, పుర కమిషనర్ శేషఫణి, ఏఈ బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిలిచిన వర్షపు నీటిని ట్యాంకర్ల ద్వారా బయటకు తరలించడం,ఎత్తు పల్లాలను జెసిబి సాయంతో వర్షపు నీరు ప్రవహించేందుకు వీలుగా చదును చేయడం, పలు చోట్ల కచ్చా డ్రైన్‌లను తవ్వేపనులను పర్యవేక్షించారు. నేషనల్ హైవే (జాతీయ రహదారి) అధికారులు కూడా వేంపల్లి రోడ్డు, కడప రోడ్డులలో వర్షపు నీరు నిలిచి ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. మురుగు కాల్వల నిర్మాణం వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఎన్‌హెచ్ అధికారులను కోరారు. క్రాంతి నగర్ మీదుగా వేంపల్లి రోడ్డు వరకు పురపాలిక ఆధ్వ ర్యంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఎన్‌హెచ్ అధికారులకు వివరించారు.

బిఎల్ఓలకు ఓటర్లు పరిశీలన శిక్షణ

విశాలాంధ్ర - బద్వేలు : భారత ఎన్నికల సంఘంఆదేశాల మేరక సోమవారం రెవిన్యూ డివిజనల్ అధికారి బద్వేల్ అధ్యక్షతన రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, బద్వేల్‌లో తాసి ల్దారు గోపవరం తాసిల్దారు నిర్వహణలో నియోజకవర్గంలోని బిఎల్ఓలకు 2002 వ సంవత్సరం ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2025 ఓటర్ జాబితాలోని ఓటర్లగా నమోదు అయ్యి ఉన్నారో లేదో పరిశీలించవలసిందిగా ఆదేశిస్తూ శిక్షణా కార్యక్రమమును నిర్వహించారు. వివరాలను రెండు రోజుల లోపల పూర్తిచేసి కార్యాలయానికి సమర్పించవలసినదిగా బిఎల్ఓలకు తెలియ చేశారు.

యూనియన్ల మధ్య వివాదం.. పోలీసుల జోక్యంతో సర్దుబాటు..

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్‌టిపిపి) శనివారం కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు గత కొన్ని రోజులుగా సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. జేఏసీ ఆధ్వర్యంలోని 23 యూనియన్లు కలిసి ఈ ఆందోళన నిర్వహిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర పవర్ 445 మరియు తెలుగు నాడు విద్యుత్ కార్మిక యూనియన్లు సంయుక్తంగా జేఏసీతో సంబంధం లేకుండా విడిగా శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సమయంలో కొద్దిపాటి ఉద్రిక్త వాతావరణం నెలకొని చిన్నపాటి వివాదం చెలరేగింది. వెంటనే కలమల్ల పోలీసులు రంగప్రవేశం చేసి వారిని స్టేషన్‌కు తరలించారు. ఇరువర్గాల మధ్య చర్చలు జరిపి వివాదాన్ని సర్దుమనిచారు. అనంతరం వారు ఉద్యమాన్ని కలిసి నిర్వహించాలని నిర్ణయించారు. ఇది ఇలా ఉండగా రెండవ రోజు శనివారం రిలే దీక్షలలో జమాల్ బాషా, విద్యానంద రెడ్డి, నాగయ్య, సుబ్బరాయుడు, సుబ్బరాజు, మనోహర్, నడిపి బాబు, శివన్న తదితరులు పాల్గొన్నారు. ఉద్యమాన్ని జేఏసీ నాయకులు పర్యవేక్షిస్తుండడం గమనార్హం.

పురుగుల మందులు వాడకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర- పెద్దమండ్యం : మల్లికార్జున ట్రేడర్స్ ఎరువుల దుకాణం వారి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పురుగు మందుల కంపెనీ అయిన యుపిఎల్ కంపినికి చెందిన అనొరక ప్రొడక్ట్ ని కొత్తగా మోర్కెట్‌లోకి తెచ్చింది. ఈ సందర్భంగా ప్రస్తుతం రైతులు సాగుచేసే పంటలు అధిక దిగుబడి కోసం ఉపయోగించే పురుగు మందులు, తెగుళ్ళు మందులు వాటి వాడకం గురించి రైతులకు వివరించారు. అదే విధంగా ఈ కాలంలో పంటలకు సోకే తెగుళ్లు వాటి నివారణకు ఉపయోగించే మందుల రైతులకు అవగాహనా కల్పించారు. అదే విధంగా ప్రస్తుతం మార్కెట్ లో అందుబాటులో ఉన్న నకిలీ మందులు పట్ల రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో యు పిల్ కంపెనీ తీర్రీటరీ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి, యూపీల్ ఎంప్లాయ్ హరి బాబు, మల్లికార్జున ట్రేడర్స్ అధినేత, మల్లికార్జున, రైతులు గడ్డం ఓబులేసు యాదవ్, తులసి శంకర్ నాయుడు, భాస్కర్, శివప్ప నాయుడు రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెత్త తరలించే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చెత్త తరలించే వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రతి వీధి నుండి చెత్తను తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదగిరి రమేష్ అన్నారు. శనివారం నగరంలోని చెత్త తరలించే వాహన డ్రైవర్లను లోడర్లకు సూచనలు చేశారు. నగరంలో ఎక్కడ చెత్త నిల్వ ఉండకుండా చర్య తీసుకోవాలని తెలిపారు. చెత్త తరలించే క్రమంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు గురికాకుండా చూడాలన్నారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాత కడప సచివాలయంలో శానిటేషన్ పై, మరణ జనన సర్టిఫికెట్లు నమోదు చేయడంలో ఎటువంటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్, శ్రీనివాస్ లు , సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు తెగిపోయి..వాహనాలకు ఇబ్బందులు

విశాలాంధ్ర - వీరబల్లి : గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వీరబల్లి మండలంలో రోడ్లు తెగిపోయి వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీరబల్లి పోలువాళ్ల వల్లే రహదారి వంతెన దెబ్బతినింది. పప్పుకుంటమాండవీనది పూర్తిగా రోడ్డు తెగిపోయింది. రాకపోకలు కూడా అంతరాయం కలిగింది ముఖ్యంగా మాండవ్య నదిలో బ్రిడ్జి పక్కన ఇసుక తవ్వడంతోనే ఇలా జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. పప్పు కుంట మాండవ్య నదిలో గత సంవత్సరం నుండి ఇసుక అక్ర ప్రమాణ జరుగుతున్నది ఎక్కువగా వంతెన పక్కన ఇసుక తీసుకోవడంతో రోడ్లు దెబ్బతిన్నాయని ప్రజలు వాపోతున్నారు.ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఉండి ఉంటే ఇలాంటి జరిగేవి కాదని వీరబల్లి మాండవ్య నదిలో కూడా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. రాత్రి పగలు రాయచోటికి ఇసుక తరలిస్తున్నారు దీంతో కూడా మాండవి నదిలో ఉండే రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి.

పశువుల ఎద లక్షణాలపై అవగాహన

విశాలాంధ్ర-వల్లూరు : పశువుల ఎద లక్షణాలపై పాడి రైతులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని కడప జిల్లా ఇంచార్జ్ ఉపసంచాలకులు డాక్టర్ శ్రీధర్ లింగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చెరువు కిందపల్లె గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ పశుగ్రాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 53 ఎనుములకు, 52 దూడ లకు ఏలిక పాముల మందు తాగించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సహాయ సంచాలకులుఉత్తయ్య, వల్లూరు డాక్టర్ మారుతి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ మాధవరెడ్డి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఆర్టికల్ ప్రెసెంటేషన్ అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు జాతీయ స్థాయి ఆర్టికల్ ప్రెసెంటేషన్ అండ్ పేపర్ పబ్లికేషన్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా ప్రయాణం ప్రారంభ దశలోనే పరిశోధన, రచనా నైపుణ్యం, విజ్ఞానాన్ని పంచుకునే అవకాశం కలిగే ప్రక్రియలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో పత్రికా ప్రచురణలు అంటే ఏమిటి, అవి ఎందుకు అవసరమో తెలియజేస్తాయన్నారు. స్కోపస్, యూజిసి, ఎస్సిఐ లాంటి గుర్తింపు పొందిన జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు ప్రచురించడంతో వాటి ప్రాముఖ్యత మరింత పెరుగుతుంది. ఈ పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిత్య, డాక్టర్ సుధాకరన్, పాల్గొన్నారు.

కేవీకేలో ఘనంగా మిల్లెట్ మేళా..చిరుధాన్యాల సమ్మేళనం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరులో శనివారం చిరుధాన్యాల సమ్మేళనం (మిల్లెట్ మేళా) ఘనంగా నిర్వహించారు. కెవికె సమన్వయకర్త డాక్టర్ అంకయ్య కుమార్ మాట్లాడుతూ రాగి, కొర్ర,సజ్జ, జొన్నలు వంటి చిరుధాన్యాల పైన మక్కువ పెంచుకోవాలన్నారు. ఇవి మనిషి ఆరోగ్యంగా ఉండడానికి ఎంతగానో ఉపయోగపడతాయని,వీటిని తక్కువ ఖర్చుతో సాగు చేసి అధిక దిగుబడి, అదనపు ఆదాయం పొందవచ్చునని, చిరుధాన్యాలలో ఇనుము, ఖనిజ లవణాలు,పీచు పదార్థాలు అధికంగా ఉంటాయని,కావున వాటిని మన దైనందిన ఆహారపు అలవాట్లలో భాగం

చేసుకోవాలని తద్వారా చిరుధాన్యాల విస్తీర్ణం పెరిగి చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెట్ లో డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. చిరుధాన్యాల విస్తీర్ణ వ్యాప్తిలో, చిరుధాన్యాలకు విలువల జోడింపులో, ఔత్సాహిక వ్యాపారవేత్తలను తయారుచేయడంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు పాత్రను గురించి తెలిపారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ శివ నారాయణ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుతో ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని, చిరుధాన్యాలతో మన శరీరానికి కావలసిన బోలెడు విటమిన్లు,పోషకాలు ఉంటాయన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 తరువాత చిరుధాన్యాల విస్తీర్ణం పెరిగిందన్నారు. మద్రాస్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ మేనేజర్ (ఏపీ,తెలంగాణ) కె. ఆదినారాయణ స్వామి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా.ప్రశాంతి, డా. వి.శిల్పకళ, డా.టి.మహేష్ బాబు, డా.ఐ.సురేష్ కుమార్ రెడ్డి, డా.మానస, కార్యాలయ సిబ్బంది,కడప,అన్నమయ్య జిల్లాల నుండి రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- మదనపల్లె : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున కురబలకోట మండలంలో జరిగింది. మదనపల్లె పట్టణం, చంద్రా కాలనీకి చెందిన సుధాకర్ (58) శుక్రవారం రాయచోటికి ద్విచక్ర వాహనంలో వెళ్ళాడు. అక్కడ తమ పిల్లల్ని తల్లిదండ్రుల వద్ద వదిలేసి, తిరిగి ఒంటరిగా తెల్లవారుజామున ద్విచక్ర వాహనంలో మదనపల్లెకి బయలుదేరాడు.ముదివేడు క్రాస్ తానామిట్ట వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు.దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య సునీత, కుమార్తెలు కీర్తన, ధనలక్ష్మి, కుమారుడు పవన్ కుమార్‌లు ఉన్నారు.

బలహీనవర్గాల పట్ల వివక్ష చూపడం దారుణం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజకవర్గంలో గత కొన్ని నెలలుగా బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ మైనార్టీల పట్ల స్థానిక రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు నిర్లక్ష్యంగా, వివక్ష పూరితంగా, వ్యవహరించడం తగదని ప్రజాసంఘాల ఐక్యవేదిక నిజ నిర్ధారణ కమిటీ సూచించింది. రజక మహిళ ఇంటిస్థలానికి సంబంధించి తీవ్ర అన్యాయంచేసిమహిళలను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నిజ నిర్ధారణ కమిటీ జిల్లా, రాష్ట్ర నాయకులు మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రమణ, ఆంజనేయులు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు, అవ్వారు మల్లి కార్జున.. మహాజన రాజ్యం పార్టీవ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంగతి మనోహర్ మహాజన్.. లిబరేషన్ పార్టీ నాయకులు బండెల ఓబయ్య.. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ సమన్వయకర్త, షేక్ అమీన్ పీరా, అభిప్రాయపడ్డారు, బద్వేల్ నియోజకవర్గ పర్యటనలో క్షేత్ర పర్యటన ముగించుకొని స్థానిక ఆర్డీఓకు వినతిపత్రం అందించారు.గోపవరం మండలంలో వాగులు వంకలు శ్మశాన స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, విలువైన భూములు లే అవుట్ లలో రహదారుల ఆక్రమణ, రజక మహిళఇంటిస్థలాలు కీలక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, లోక్ సత్తా ఉద్యమనేత, దేవర శ్రీకృష్ణ, మహాసభ జిల్లా నాయకులు నూకల పెంచలయ్య, జక్కం రాజు, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికై బాధ్యతగా పనిచేస్తున్నాం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రజా సంక్షేమానికై బాధ్యతగా పనిచేస్తున్నామని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే షాజహాన్ బాష స్పష్టం చేశారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను 9వార్డు పరిధిలోని

సుభాష్ రోడ్డు నందు వార్డు ఇంచార్జి నాదెళ్ల బాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో వాటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి, ఎమ్మెల్యే సోదరుడు జంషీర్, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ, రాధమ్మ, విజయమ్మ, నాగమణి, మండిపల్లె మధుసూదన్ రెడ్డి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో విద్యార్థినిలకు "సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న" 500" మంది విద్యార్థినిలకు "సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి డి. సదాశివ (కరాటే మాస్టర్) విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తమను తాను కాపాడు కోవడానికి వివిధ రకాల కరాటే నైపుణ్యములను నేర్చుకోవాలని సమాజంలో పురుషుల కు సమానంగా అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి , ప్రిన్సిపల్. డాక్టర్. పి. రాయుడు, ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ నళిని పాల్గొన్నారు.

చక్కటి ప్రణాళికతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి : సిఐ కుల్లాయప్ప

విశాలాంధ్ర-రాయచోటి:ఇంజనీరింగ్ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని రాయచోటి పట్టణం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.కుల్లాయప్ప కోరారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయచోటి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కుల్లాయప్ప, గెస్ట్ ఆఫ్ హానర్‌గా ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ డిజి రామమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుల్లాయప్ప మాట్లాడుతూ ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ చదువును చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లి, ఉన్నత లక్ష్యాలను సాధించాలి. శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాం డెంట్ కెవీవి సుబ్బయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతరమేనన్నారు. మోటివేషనల్ స్పీకర్ డి జి.రామమూర్తి మాట్లాడుతూ ఈ విద్యాసంస్థ ఎల్లప్పుడూ విద్యా బోధనలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, నాక్ గుర్తింపు, అటానమస్ హోదా సొంతం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డా.వి.వెంకటరమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి : కలెక్టర్

విశాలాంధ్ర -సంబేపల్లె:పచ్చదనం, పరిశుభ్రతలు వేల సంవత్సరాల మన సంస్కృతిలో భాగమని, జిల్లా ప్రజలందరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం సంబేపల్లెలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తోందని, సెప్టెంబర్ మాసం మూడో శనివారం రోజు గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇంట్లో అవసరాలకి ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ కవర్లను వినియోగించాలని సూచించారు. అనంతరం సంబేపల్లె ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయ శాఖ అధికారి లక్ష్మీపతి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి రాధమ్మ, మండల తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల ఎంపీడీవో రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గురజాడ గృహాన్ని అధ్యయన కేంద్రంగా మార్చాలి

విశాలాంధ్ర-సిద్దవటం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గురజాడ గృహాన్ని అధ్యయన కేంద్రంగా మార్చాలని జెవివి జిల్లా అధ్యక్షులు సమీర్ భాష తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని

11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఆవరణలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ భావాలకు అనుగుణంగా రచనలు చేసే తెలుగు రచయితలను, గురజాడ సాహిత్యం అధ్యయనం చేస్తున్న వారిని ఏడాదికి ఒకరిని పురస్కారంతో గౌరవించాలన్నారు. గురజాడ జయంతిని కూడా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న అధికారికంగా నిర్వహించాలన్నారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురజాడ దృష్టిలో దేశభక్తి అంటే కులమతాలతో సంబంధం లేకుండా మనుషులందరినీ ప్రేమించడం అని, ప్రతి మనిషి తనకోసం తాను బ్రతుకుతూ తన చుట్టూ ఉన్న ఇతర మనుషుల కోసం కూడా బ్రతకడం అని తెలిపారు. విజయ నగరంలో గురజాడ అప్పారావు నివాసగృహం అన్యాక్రాంతమవుతున్నదని వార్తలు వస్తున్నాయన్నారు. ఆయన గారి ఇంటి రక్షణను ప్రభుత్వం తన బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూనస్, రామ సుబ్బారెడ్డి, సిరాజుల్లా, రవిశంకర్, పోతులూరయ్య , నరసింహులు, మౌలాలి, హేమంత్, మాధవి లత, రాజమ్మ, పరమేశ్వరి, సుమతి, సుజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా కేంద్ర యువ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బ్రహ్మ కుమారీస్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్నదే వికసిత్ భారత్ కోసం నషాముక్త యువత కార్యక్రమం అని ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బీకే శాంత తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శ్రీ విద్యా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజయోగ ట్రైనర్ బీకే సౌజన్య మాట్లాడుతూ విదేశీ వస్తువులపై విలాస వస్తువులపై ఆధారపడటం కూడా మనిషిని బానిసగా చేస్తుందన్నారు. ప్రతి యువత వ్యసనం నుండి విముక్తి పొంది స్వదేశీ ద్వారా సంపన్నమైనప్పుడే భారతదేశం విశ్వ గురువు అవుతుందని తెలిపారు. విద్యార్థుల చేత రాజయోగ సాధన చేయించి వికసిత భారత్ కై ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, ప్రిన్సిపల్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అన్ని ఆర్టీసీ సర్వీసులు బస్టాండ్‌లో నిలపాలి

విశాలాంధ్ర- పీలేరు: ఆర్టీసీ డిపోలో పీలేరు డిపోతోపాటు ఇతర డిపో బస్సులన్నిస్థాపింగ్ చేయాలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా వార్డు సభ్యులతో కలసి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, డిపో మేనేజర్‌లకు లేఖల రూపంలో విన్నవించడం.జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పీలేరు నుంచి మదనపల్లెకు ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య బస్సులు లేకపోవడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఈ కార్యక్రమం లోఎంపీటీసీ నర్సింహా రెడ్డి వార్డు సభ్యులు ఉదయ్ అభిద్, నాగరాజా నాయక్,ఫర్మాష్,షాజహాన్ లు పాల్గొన్నారు.

పట్టణంలో ఆరు 100కెవీఏ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురం పట్టణంలో లోఓల్టేజ్ సమస్యను అధిగమించేందుకు లరు అదనపు 100కెవీఏ ట్రాన్స్ పార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్ ఏఈ రాజశేఖర్ తెలిపారు శనివారం పంచాయతీ ఈవో రవీంద్రనాథ్, పంచాయతీ ట్రాన్స్కో సిబ్బందితో కలిసి ఏఈ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ట్రాన్స్ ఫార్మర్ల స్థలాలను పరిశీలించారు. పట్టణంలోని నాయక్నిధి, రామాలయం వీట, ఎన్టీఆర్ కాలనీ ఉత్తరం, దక్షిణం, నాలుగురోడ్డు, గాంధీపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థలాలను గుర్తించారు. త్వరలోనే ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి ప్రజలకు లోఓల్టేజ్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు.

అసత్య ప్రచారం చేయడం తగదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తమపై నిరాధార ఆరోపణలతో అసత్య ప్రచారం చేయడం తగదని బిజెపి నియోజికవర్గ ఇంచార్జ్ గొర్రె శ్రీనివాసులు, 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం స్థానిక గొర్రె శ్రీనివాసులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము తమ స్వంత పనుల నిమిత్తం విడివిడిగా వుంటే తమను ఏకత్రాటి పైకి తెచ్చిన ఆకాశ రామన్నకు ధన్యవాదాలు తెలిపారు. తాము, మరో ముగ్గురు వ్యక్తులు కలిసి అవినీతి చేశామని ప్రజలను తప్పు ద్రోవ పట్టించారని, ఇటువంటి నిరాధార ఆరోపణలు చేసిన వారు ఎవరైనా కానీ ఆధారాలతో నిరూపించగలిగితే శివాలయం సర్కిల్ లేదా మరో బహిరంగ వేదిక పైకి వస్తే తాము చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. ఇకనైనా ఇటువంటి చవకబారు ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలని సూచించారు. తమపై చేసిన అసత్య ప్రచారంపై త్రీ టౌన్ సిఐ కి సమగ్ర విచారణ జరపాలని పిర్యాదు చేస్తామని తెలిపారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల (బ్రాంచ్ 1) నందు ముందస్తు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం సురేష్, ఆర్ ఐ.శ్రీధర్, ప్రిన్సిపల్ సుమన్ గౌడ్ లు విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతి కానీ ఈ సమయంలో దుర్గాదేవిని పూజిస్తారని అండగా ప్రాధాన్యాన్ని విశిష్టతను తెలిపారు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు ఈ నేపథ్యంలో విద్యార్థులు అమ్మవారి వేషధారణలో మరి సాంప్రదాయ దుస్తులతో అలరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమన్ గౌడ్ కోఆర్డినేటర్ రవికుమార్ డీన్ జానకిరామ్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అనూష చారితో చరిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కౌట్ శిక్షణతో బంగారు భవిష్యత్తు:డిఈవో

విశాలాంధ్ర - పీలేరు : క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్ అని, స్కౌట్ తో విద్యార్థులలో నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించడమే లక్ష్యమని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం మధ్యాహ్నం పీలేరు పట్టణంలోని శ్రీ భువన విద్యాలయం నందు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శారీరక దారుఢ్యం పెంపొందించడానికి, మానసికంగా బలోపేతం పొందడానికి స్కౌటిజం తోడ్పడుతుందన్నారు. స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సమకూరుతుందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో స్కౌట్ యూనిట్లను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని అన్నారు. స్కౌట్ సర్టిఫికెట్లు పొందడం వల్ల విద్యా, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రవేశ సర్టిఫికెట్లను డిఈఓ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఉప విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గురులక్ష్మి, ఏఎస్ఓసి లక్ష్మీకర్, పాఠశాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ ఫలితాల మెరుగయ్యేందుకు కృషి

విశాలాంధ్ర-సిద్దవటం : స్కూల్ కాంప్లెక్స్ ఫలితాల మెరుగయ్యేందుకు సమగ్ర శిక్ష ద్వారా కృషి చేస్తామని అకడమిక్ మానిటరింగ్ అధికారి వీరేంద్ర రావ్ యాదవ్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఎఫ్ఎల్ఎన్ మరియు టీఎల్ఎం లపై ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అకడమిక్ మానిటరింగ్ అధికారి వీరేంద్ర రావ్ యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫండమెంటల్ లిటరసి మరియు న్యూమరసి కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కో - ఆర్డినేటర్ లక్ష్మీ నరసింహ రాజు, ప్రాధానోపాధ్యాయులు శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శరవేగంగా కల్వర్టు మరమ్మత్తు పనులు

విశాలాంధ్ర - సుండుపల్లి : గత రెండు రోజుల క్రితం అయ్యవారి చెరువు తెగి చెరుకువండ్లపల్లె దగ్గర ఉన్న కల్వర్టు కొట్టుకుపోవడంతో పించా సుండుపల్లి మార్గమధ్యంలో రాకపోకలు నిలిచిపోవడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదిన పనులు ముమ్మరం చేస్తున్నారు అందులో భాగంగానే కల్వర్టు కోసం శుక్రవారం పైపులు తరలించారు ఆర్ అండ్ బి జేఈ కుమార్ స్థానికులుకల్వర్టు పనులను ముమ్మరం చేసేందుకు కృషి చేస్తున్నారు తెగిపోయిన రోడ్డులో పైపులు అమర్చి మట్టి తోలి రాక పోకలు పునరుద్ధరించాలని అందుకోసం గత రెండు రోజుల నుండి మరమ్మత్తుల పనులు చేస్తున్నారు శుక్రవారం మళ్లీ ఓ మోస్తారు వర్షం కురవడంతో పనులు నిలిచిపోయాయి శనివారం ఉదయం నుండి మరమత్తుల పనుల కోసం జెసిబి సహాయంతో పనులు ముమ్మరం చేస్తూ ఉన్నారు దాదాపు 50% పనులు పూర్తి అవుతున్నాయని అధికారులు తెలియజేశారు.

ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయాలి

విశాలాంధ్ర -ముద్దనూరు : రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయాలని ఇంచార్జ్ తహసీల్దార్ శోభన్ బాబు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ , రెవెన్యూ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది ఇరువురు సమన్వయంతో పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపు ఖరీఫ్ లో సాగు చేసిన అన్ని పంటలను పరిశీలించి పంట నమోదు 100% పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకట క్రిష్ణారెడ్డి,ఉద్యాన సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

విశాలాంధ్ర-గాలివీడు : జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాత్రి వర్షం దంచికొట్టింది. రాయచోటి నియోజకవర్గంలో కుండపోతగా వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పలుచోట్ల రోడ్లపైకి నీరు చేరడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. మండలాల వారిగా వర్షపాతం చూస్తే గాలివీడు 42.0 మీ.మీ, చిన్నమండెం 63.0 మి.మీ, సంబేపల్లి 52.8 మి. మీ, రాయచోటి 145.4 మి. మీ, లక్కిరెడ్డి పల్లి 35.0 మి. మీ,రామాపురం 42.6 మి. మీ, గుర్రమకొండ 45.6 మి. మీ, కలకడ 28.4 మి. మీ,కేవీ పల్లి 39.8 మి. మీ,పీలేరు16.0 మి.మీ వర్షపాతం నమోదయ్యిందని ఏఎస్ఓ శ్రీదుర్గ తెలిపారు. ఇదిలా ఉండగా వెలిగల్లు జలాశయంలో ప్రస్తుతం నీటిమట్టం 2.44 టీఎంసీలు నీరు నిల్వవుంది. ఎగువప్రాంతం నుండి ఇన్ ఫ్లో నీరు చేరడం లేదని ప్రాజక్ట్ డీఈ శిరీష్ కుమార్ తెలిపారు.

ఆటో డ్రైవర్లలో పండుగ వాతావరణం

డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన వాహన మిత్ర పథకం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లలో ఆనందం నెలకొందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ మంచూరు నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆర్థికంగా బలపడాలని, వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని సీఎం చంద్రబాబు ఆలోచనతోనే వాహన మిత్ర పథకం ప్రారంభ మైందన్నారు. ఆటో డ్రైవర్ల తర పున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మంచూరు సూర్యనారాయణ రెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి లు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

రేపటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని విశ్వభారతి పాఠశాల సమీపంలో వెలసిన శ్రీ సర్వమంగళాదేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో రేపటి నుంచి దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు గొర్ల భుదేవమ్మ, గొర్ల మోహన్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ దసరా ఉత్సవాలకు సంబంధించి ప్రతీ రోజు కుంకుమార్చన, అభిషేకం, మంగళహారతి ఉంటుందన్నారు. కాబట్టి అమ్మవారి ఉభయం చేయించుకునే భక్తులు ఎవరైనా ఉంటే 9502639099, 9502134940, 9347855966లకు సంప్రదించి మీ అమూల్యమైన పేరును నమోదు చేసుకోగలరని కమిటీ సభ్యులు తెలిపారు.

22 నుంచి దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారిశాల)లో రేపటి నుంచి దసరా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సభ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావులు తెలిపారు. శనివారం స్థానిక అమ్మవారిశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ సోమవారం నుండి అక్టోబరు 3వ తేదీ వరకు అమ్మవారిశాలలో దసరా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొని వాసవీ మాత కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కోశాధికారి జాలాది పరమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని స్థానిక కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం అయినట్లు వైద్యాధికారులు డా.హనీఫ్ బాబ, డా.శ్రీనివాస్ లు పేర్కొన్నారు. శనివారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కళాశాలలు, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్ల లో జరిగిన కార్యక్రమంలో 1-19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు నులిపురుగుల నిర్మూలన కోసం భోజనానంతరం ఆల్బెండజోలు 400 ఎం.జి మాత్రలను మింగించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆప్తామ్మిక్ ఆఫీసర్ రఘురామి రెడ్డి, సూపర్ వైజరీ స్టాఫ్ క్రిష్ణమ్మ, బి.ఏ.వర ప్రసాద్, చంద్రకళ, సీహెచ్ఓలు, ఎఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: కట్టుకున్న భర్త హత్య కేసులో భార్యను, ఆమె తమ్ముడ్ని రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ మహేంద్ర అరెస్టు సంబంధించిన వివరాలు వెల్లడించారు సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన జరిపిటి రామన్న తరచూ మద్యం తాగి ఇంట్లో భార్యతో గొడవ పడేవాడు. దీనికి తోడు అప్పులు ఎక్కువ కావడంతో అప్పిచ్చిన వారు ఇంటికి వచ్చి వేధింపులు చేసేవారు. దీంతో తరచూ భార్యాభర్తలు ఘర్షణ పడేవారు. ఈ క్రమంలో ఈ ఏడాది మార్చి 12వ తేదీన మద్యం తాగి వచ్చిన రామన్న భార్య రమణమ్మతో మరోసారి గొడవకు దిగాడు. ఆమెపై చేయి చేసుకోవడంతో ప్రతిఘటించిన ఆమె పప్పుగుత్తితో దాడిచేస్తుంది. రామన్న కింద పడిపోవడంతో రమణమ్మ తమ్ముడు ఈశ్వర్ రుబ్బురోలు గుండుతో తలపై దాడి చేసి కొట్టడంతో రామన్న మృతి చెందాడు. దీంతో వారు మృతదేహాన్ని గోనె సంచిలో కట్టుకొని, ద్విచక్ర వాహనంలో బి. కొత్తకోట పట్టణంలోని కస్తూర్బా పాఠశాల వెనుక వైపు ఉన్న హంద్రీనీవా కాలువ వద్ద పూడ్చి పెట్టారు. ఈ నేపథ్యంలో మూడు నెలల తరువాత మృతుడి తమ్ముడు లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. కేసులో మృతుడి భార్య రమణమ్మ, ఆమె తమ్ముడు ఈశ్వర్ లు దాడి చేసే హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ మేరకు శుక్రవారం బి.కొత్తకోటకు వెళ్లి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరిస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ కేసును చాకచక్యంగా చేదించడంలో ప్రతిభ చూపిన సిఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా, సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-సంబేపల్లె: విద్యార్థులలో ఆంగ్ల భాషాభివృద్ధి కోసం క్విజ్ పోటీలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆంగ్ల ఉపాధ్యాయులు విజయ భాస్కర్, దేవప్రసాద్ రెడ్డి విద్యార్థులకు ఆంగ్లంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడించే ప్రయత్నంలో భాగంగా క్విజ్ పోటీలు అనే కృత్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించు కుంటున్నామని తెలిపారు. దీనివలన విద్యార్థులలో ఉత్సాహం, పోటీ తత్వం పెరిగాయన్నారు. స్పెల్లింగ్, పదజాలము, వ్యాకరణము మొదలైన అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. వారానికి ఒకసారి ఒక్కొక్క సబ్జెక్టుపై పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వీటివలన పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది అన్నారు. దీని వలన విద్యార్థులలో చదువుపట్ల ఆసక్తి పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాధవ్‌కి ఘన సన్మానం

విశాలాంధ్ర-రాజంపేట: విశాఖపట్నం బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ని శనివారం శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నూతనంగా నియామకం అయిన సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు టీవీ ఎన్ మాధవ్ మాట్లాడుతూ ఎబివిపి కార్యకర్తగా, విద్యార్థి రాజకీయాల నుంచి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్త పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. క్రమశిక్షణతో పార్టీని నమ్మి పనిచేసిన సాధారణ కార్యకర్తకు సైతం భారతీయ జనతా పార్టీలో సముచిత స్థానం దక్కుతుంది అన్నారు. అనంతరం నూతన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మెన్ పోతుగుంట రమేష్ నాయుడు పీవీఎన్ మాధవ్ ను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ పెద్దలు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వర్తిస్తానని, శ్రీశైలం దేవస్థాన పరిపాలన,పవిత్రతను చిత్తశుద్ధితో కాపాడుతానని, దైవకార్యాన్ని పార్టీ పెద్దలు పెట్టడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, బీజేవైఎం నాయకులు ఇప్పిలి మూర్తి నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ పెట్రోల్ బంకులో భారీ గోల్ మాల్..

- రూ. 63 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక అంచనా..
- డిపో మేనేజర్ తో సహా ఆరుగురు సస్పెండ్..
- మరో ఇద్దరిని తప్పించినట్లు గుసగుసలు..!
- క్లీన్ చిట్ ఇచ్చిన ఆడిట్ అధికారి పైనా అనుమానాలు

విశాలాంధ్ర-రాజంపేట: కంచె చేను మేస్తే కాపాడేదెవరు అన్న చందనంగా.. నష్టాల ఊబిలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించేందుకు గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన ఆర్టీసీకి అనుబంధంగా కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో భారీ గోల్ మాల్ జరిగినట్లు తెలుస్తోంది. పెట్రోల్ బంకు ప్రారంభమైనప్పటినుండి ఆగస్టు వరకు సుమారు 8 నెలలకు గాను రూ 63 లక్షల భారీ కుంభకోణం జరిగినట్లు విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. ఈ ఘటనలో డిపో మేనేజర్ రమణయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ ధరణి భాయ్, అకౌంట్స్ విభాగంలో డి.రామమోహన్, పి.వి.ఎస్ నారాయణ, పెట్రోల్ బంక్ పర్యవేక్షణ అధికారులు నాయుడు, పి.లక్ష్మీనరసయ్య లను బాధ్యులుగా చేరుస్తూ గత నెలలో అన్నమయ్య జిల్లా డి.పి.టి.ఓ రాము ఆధ్వర్యంలో అర్బన్ పోలీస్ స్టేషన్ నందు కేసు కూడా నమోదయింది. సుమారు నెలరోజుల విజిలెన్స్ విచారణలో పైన పేర్కొన్న ఆరుగురిని బాధ్యులుగా చేరుస్తూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్ శనివారం వారిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. అయితే ఈ భారీ కుంభకోణంలో ప్రమేయం ఉన్న మరో ఇద్దరిని కేసు నుండి తప్పించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే గత నెలలో పెట్రోల్ బంకు అవినీతిపై ఆడిట్ కు వచ్చిన ఆడిట్ విభాగ అధికారి బాలాజీ పెట్రోల్ బంకులో ఎటువంటి అవినీతి జరగలేదని క్లీన్ చిట్ ఇవ్వడం పై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇంతటి భారీ కుంభకోణం జరిగినా సదరు అధికారి క్లీన్ చిట్ ఇవ్వడంలోనూ ఆయనపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటోనని ఆర్టీసీ సిబ్బంది చర్చించుకుంటున్నారు. అలాగే రాజంపేట డిపో లోను, జిల్లా కేంద్రంలోనూ విధులు నిర్వహించే ఒక అధికారి పాత్ర కూడా ఈ అవినీతిలో చోటు చేసుకున్నట్లు సమాచారం. అయితే విచారణలో ఆయన పేరు కూడా లేకపోవడం గమనార్హం. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పెట్రోల్ బంకులో 8 నెలలు తిరగకుండానే ఇంతటి భారీ అవినీతి జరగడంపై సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-కడప: వైయస్సార్ కడప జిల్లాలో 17.9.2025 నుండి 02.10.2025 వరకు జరిగే 'స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో మహిళలకు, కిషోరబాలికలకు, చిన్న పిల్లలకు ఆరోగ్య శిబిరాలలో ఆరోగ్యపరీక్షలు, చికిత్సలు జరుగుచున్నందున ప్రతి ఒక్క మహిళ, గర్భవతులు, కిషోర్ బాలికలు, పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు తెలియజేశారు. 17-09-2025వ తేదీ నుంచి 20-09-2025 వరకు జిల్లాలో ఆరోగ్య శిబిరాలలో మహిళలు, గర్భవత్తులు, కిషోర బాలికలు, పిల్లలు క్రింద తెలిపిన విధముగా ఆరోగ్యపరీక్షలు, చికిత్సలు పొందారు. 02-10-2025 తేదీ వరకు వివిధ ఆరోగ్య శిబిరాలలో జరిగే ఆరోగ్య సేవలను ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మరియు ఆశా కార్యకర్తల ద్వారా తెలుసుకొని దగ్గరలోని ఆరోగ్య శిబిరాలలో ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.కె. నాగరాజు తెలియజేశారు.

పిఎం స్వానిధి రుణాలను సద్వినియోగం చేసుకోండి

మెప్మా పీడీ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-పులివెందుల: పిఎం స్వానిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ కిరణ్ కుమార్ కోరారు. స్థానిక బిఎస్ఎన్ ఎల్ కార్యాలయం ఎదుట శనివారం లోక కళ్యాణ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పథకం ద్వారా రుణాలను అందిస్తోందన్నారు. పేద కుటుంబాల అభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. చిరు వ్యాపారుల అభివృద్ధి కోసం పిఎం స్వానిధి పథకం అమలవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక వృత్తిని ఎంచుకుని తద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవాలన్నారు. ఈ పథకం కింద మొదట రూ.15వేలు రుణం అందిస్తామన్నారు. బ్యాంక్ నుంచి పొందిన రుణాలను సక్రమంగా చెల్లిస్తే తదుపరి అదనం గా మరింత రుణం అందిస్తాని తెలిపారు. ఇలా రూ.50వేల వరకు రుణసాయం అందిస్తామని కిరణ్‌కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రాముడు, హాజ్‌కమిటీ డైరెక్టరు మహబూబ్‌బాషా, మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం అమర్‌నాథ్‌యాదవ్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, సిఎంఎం నాగలు, పివో రామాంజనేయులు, హరిప్రసాద్‌రెడ్డి, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, వివిధ బ్యాంకుల అధికారులు, ఆర్‌పిలు, మహిళలు, చిరువ్యాపారులు పాల్గొన్నారు.

దొంగతనం కేసును చేధించిన పోలీసులు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలోని పిల్లగుట్ల, జగనన్న కాలనీలో ఇటీవల చోటు చేసుకున్న దొంగతనం కేసును పోలీసులు చేధించారు. ఈ కేసులో ఒకరు మేజరు మరో ఇద్దరు మైనర్లను శనివారం అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ విషయాన్ని వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం మీడియాకు వివరించారు. ఆ వివరాలిలావున్నాయి. లాంగ్ చైన్ ఎరుపు డాలర్ కలిగి 3 వరుసలలో సగం వరకు ఆకుపచ్చ రంగు పూసల డిజైన్ వుండి, మిగతా సగం సాదా డిజైన్ కలిగినది బరువు-33 గ్రాముల 800 మిల్లీ గ్రాములు, గుండ్రని లింకు డిజైన్ గల 2 ప్యాన్సీ చైనులు 20 గ్రాముల 200 మిల్లీ గ్రాములు. 3. పచ్చరాయి ఉంగరం- 4 గ్రాముల 500 మిల్లీ గ్రాములు. చిన్న పిల్లల కమ్మలు ఒక జత మధ్యలో గ్రీన్ స్టోన్ కలిగినవి-700 మిల్లీ గ్రాములు. చెవులు కుట్టించేటప్పుడు వేసుకొనే కమ్మలు-400 మిల్లీ గ్రాములు మధ్యలో గ్రీన్ స్టోన్ కలిగినవి. రెండుజతల చిన్న పిల్లల వెండి మువ్వ గొలుసులు-118 గ్రాములు. మొత్తము రికవరీ అయిన బంగారు ఆభరణములు బరువు 66 గ్రాముల 900 మిల్లీ గ్రాములు. వెండి ఆభరణముల బరువు-118 గ్రాములు. వీటిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు వారు తెలిపారు.

ఆరోగ్య జిల్లా అందరి బాధ్యత...!

హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.వెంకట్రాముడు

విశాలాంధ్ర-కడప: స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా కడప జిల్లాను కాలుష్య రహిత ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐఎంహెచ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాముడు పేర్కొన్నారు. శనివారం రిమ్స్ ప్రాంగణంలోని ఐఎంహెచ్ హాపిటల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ 'స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పురస్కరించుకుని డాక్టర్ వెంకట్రాముడు హాస్పిటల్ అధికారులతో, సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాముడు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. హాస్పిటల్ అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఐఎంహెచ్ హాస్పిటల్ ప్రాంగణంలో అధికారులు, సిబ్బంది పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఓ డాక్టర్ సుబ్రమణ్యం, మానసిక డాక్టర్లు వంశీ, సునీత, విష్ణు వర్ధన్,షాహిద్ భాష, విశాలాక్షి, లక్ష్మీ నారాయణ డైటిషన్ సిద్దయ్య, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల లో 'యాంటీ ర్యాగింగ్, అలాగే మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాలకు సంబంధించి శనివారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పులివెందుల సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రెడ్డి, లేడీ కానిస్టేబుల్ నర్మదలు హాజరయ్యారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి యాంటీ ర్యాగింగ్ వాటికి సంబంధించిన చట్టాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలని హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున రెడ్డి కోరారు. లేడీ కానిస్టేబుల్ నర్మద శ్రీ శక్తి'యాప్ యొక్క ప్రాముఖ్యత వివరించి ప్రతి విద్యార్థి తమ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ జాకీర్ భాషా, డాక్టర్ ప్రదీప్, కుమారి మాధవి, పీడీ డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

భువనేశ్వరి స్ఫూర్తితో ముందుకు వెళ్తాం: జడ్పీటీసీ లతారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి స్ఫూర్తితో ముందుకు వెళ్తామని జెడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి వెల్లడించారు. ఇటీవల పులివెందుల జడ్పిటిసి ఎన్నికలలో ఘన విజయం సాధించిన లతారెడ్డి విజయవాడలోని చంద్రబాబు నివాసంలో భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజల విశ్వాసాన్ని నిలుపుకుని వారి అభ్యున్నతికి కృషి చేయాలని, అభివృద్ధి ద్వారా ప్రజల నమ్మకాన్ని బలపరచడంతోపాటు గెలుపు ప్రజలకు కూడా ఒక గర్వకారణమని భువనేశ్వరి చెప్పినట్లు లతా రెడ్డి తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతోనే తాను విజయం సాధించగలిగానన్నారు. భువనేశ్వరి అందించిన ప్రోత్సాహం, ఆశీర్వాదం తనకు మరింత బాధ్యతను కల్పించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.

వైద్యకళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం : అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే ఉద్యమిస్తాం.. ఇందుకు ఏ స్థాయి పోరాటానికైనా సిద్ధమే.. వెనుకడుగు వేసే ప్రసక్తే ఉండదంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కూటమి సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు. పులివెందులలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఎరువులు యూరియా అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదన్నారు. ఓజి సినిమా టికెట్ పెంపుపై ఉన్న శ్రద్ధ రైతులపై ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇదేమిటనే అడిగితే కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. డ్వాక్రా మహిళలకు వారి సమస్యలను వెంటనే పరిష్కరించడంతోపాటు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. యువ జన, విద్యార్థి విభాగం నాయకుల ఆధ్వర్యంలో నిరసన గట్టిగానే తెలిపారని వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా ప్రజా సమస్యలపై గళం విప్పుతామని అవినాష్ రెడ్డి తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు. అమ్మవారిశాల సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వీధిలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా క్యూఆర్ కోడ్ తో ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే స్వయంగా లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి వృద్దులకు, వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లుగా పని చేస్తున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, కారుమంచి సంయుక్త, తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, టిడిపి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, జనసేన నాయకులు పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, చౌక దుకాణం డీలర్స్ పాల్గొన్నారు.

భారీ వర్షాలు కారణంగా మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-గాలివీడు : భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు సహాయార్థం ఎన్నారై టీడీపీ యూఎస్ఏ చెంచు వేణుగోపాల్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.15 వేలు విరాళం అందించడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలో సంభవించిన భారీ వర్షాలకు మృతి చెందిన బాధితులను ఆదుకునే నిమిత్తం తనవంతు సహాయం విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసమే గాక, ప్రజల కోసం కూడా పరితపించే కార్యకర్తలు కేవలం టీడీపీకే సొంతమని చెంచు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భారీ వర్షం,వరద కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోవడం నిజంగా బాధాకరమన్నారు. పోయిన మనుషులను మనం తిరిగి తీసుకురాలేము గానీ, ఆ కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం,పార్టీ నేతలు ఉంటారని, వారిని అన్ని రకాలుగా ఆదుకుం టామన్నారు.

అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీలకు 42 రోజుల సమ్మె కాలపు హామీలు మినిట్స్ జీవోలు అమలు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి కోరారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ,నాగేశ్వరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేసిన సుదీర్ఘ పోరాటానికి నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సందర్భంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, అమలు చేయకపోవడంతో 42 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మకమైన పోరాటం చేపట్టారని, సుదీర్ఘ పోరాట సందర్భంలో జులైలో వేతనాలు పెంచుతామని, అలాగే మరో 11 డిమాండ్లను పరిష్కరిస్తామని మినిట్స్ కాపీ ఆధారంగా హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మినిట్స్ కాపీ హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక దఫాలుగా స్థానిక ప్రజా ప్రతినిధులను మంత్రులను, ముఖ్యమంత్రికి విన్నవించామని కాని నేటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని మండిపడ్డారు. గర్భిణులు, పిల్లలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని, పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారం, ఆరోగ్యం, విద్య అందించాలని లబ్ధిదారుల సంతకం పెట్టించుకొని సరకులు ఇచ్చే పద్ధతిని కొనసాగించాలని కోరారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్న సరకులు పోషణ ట్రాకర్ బాలసంజీవిని యాప్ ద్వారా అందజేయాలని నిర్దేశించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్వర్ సమస్యల కారణంగా ముఖ ఆధారిత నమోదు తప్పనిసరి చేయకుండా రిజిస్టర్లో సంతకం తీసుకుని సరుకులు ఇచ్చే పద్ధతిని కొనసాగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల వెంకటరమణ, స్వర్ణ కుమారి శ్రీవాణి,శశికల తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఆహ్వాన పత్రికలు విడుదల

విశాలాంధ్ర - నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం దసరా ఆహ్వాన పత్రికలను ఆర్యవైశ్య సంఘం సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి మాట్లాడుతూ 22నదీక్ష బంధన అలంకారం,23న పార్వతీదేవి అలంకారం, 24న గజలక్ష్మీదేవి అలంకారం, 25న కృష్ణమూర్తి అలంకారం,26న తోటోత్సవం, మోహిని అలంకారం, 27న మీనాక్షి దేవి అలంకారం, 28న గాయత్రీ దేవి అలంకారం,29న సరస్వతి దేవి అలంకారం, 30న మహిషాసుర మర్ధిని అలంకారం, 01వ తేదీ అన్నపూర్ణాదేవి అలంకారం, 02వ తేదీ సెమీ దర్శనం గ్రామోత్సవం, రాత్రి రాజరాజేశ్వరి దేవి అలంకారం, 3వ తేదీ ఉదయం వసంతోత్సవం, రాత్రి ఊంజల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళా మండలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలకు వెలుగు దివ్వెలు గురువులు :విసి అల్లం శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప వైవీయూ : విద్యార్థుల జీవితాలకు వెలుగు దివ్వెలై సమాజాన్ని ప్రకాశవంతంగా నిలిపే గురువుల బాధ్యత చైతన్యవంతమైనదని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు స్పష్టం చేశారు. యోగివేమన యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన (యూటా) ఆధ్వర్యంలో ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కెమిస్ట్రీ ప్రొఫెసర్ కెవిస్వీ కృష్ణారావు, బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ ప్రొఫెసర్ కె.రియాజున్నిసాలకు సన్మాన కార్యక్రమం వైవియూ సైన్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్లో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులను విజయపథంలో తీసుకు వెళ్లడమే నిత్య కర్తవ్యంగా గురువులు భావించాలన్నారు. న్యాక్ గుర్తింపు, ఇటీవలే ఎన్ఐఆర్ ఏళ్ల ఉత్తమ ర్యాంకు లభించడం, ప్రాజెక్టు అందుకోవడం, ఇలా విశ్వవిద్యాలయం అవార్డులకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రొఫెసర్లుగా పాఠాలు చెప్పడమే కాకుండా విద్యార్థులు నైతిక విలువలు, మానవతా తత్వం ఆచరించేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. విజయాలనేవి అంత సులువుగా ఎవరికి దక్కవని దాని వెనుక ఎంతో శ్రమ ఉంటుందనడానికి ఆచార్య కృష్ణారావు, ప్రొఫెసర్ రియాజున్నీసా నిదర్శనం అన్నారు. వీరిద్దరికి అవార్డు రావడం వైవీయుకు దక్కిన గౌరవం అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.పద్మ పరిపాలనాపరంగా గురువుల పక్షాన ఉంటామని అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతి ప్రక్రియ కూడా త్వరలో పూర్తి అవుతుందన్నారు. మరో విశిష్టా అతిథిప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర మూర్తిమత్వంతో అన్ని కోణాల్లో గురువుల రాణించాలని ఆకాంక్షించారు. సభకు అధ్యక్షత వహిం చిన ఆచార్య ఎం.ఎం వినోదిని, యూటా అధ్యక్షులు ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ గురువుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కెమిస్ట్రీ ప్రొఫెసర్ కెవిస్వీ కృష్ణారావు, బయో టెక్నాలజీ ప్రొఫెసర్ రియాజున్నిసాను ఘనంగా సత్కరించారు. యూటా ప్రతినిధి ప్రొఫెసర్ జి.పార్వతి ముగింపు వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టూవీలర్లకు భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై ఎస్పీ ఉక్కుపాదం

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కడప టౌన్ డి.యస్.పి. ఎ. వేంకటేశ్వరులు ఆద్వర్యంలో కడప ట్రాఫిక్ సీఐ డి.కె. జావీద్, ట్రాఫిక్ యస్.ఐ యు.వై జయరాములు మరియు ట్రాఫిక్ సిబ్బంది కలిసి టూవీలర్లకు మాడిఫై సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరిగే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కడప నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న50 టూవీలర్ల సైలెన్సర్లు లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించిన కడప టౌన్ ట్రాఫిక్ పోలీస్. కడప నగర ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న 50 టూవీలర్ల సైలెన్సర్లు లను స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర డి.ఎస్పీ రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లి దండ్రులు కూడా ఆలోచించాలి. రూ. 30 వేల విలువ చేసే సైలెన్సర్లు ప్రత్యేకంగా టూవీలర్లకు బిగించుకుంటున్నారంటే ఆ డబ్బు పిల్లలకు ఏ విధంగా వస్తుందో ఆలోచించాలన్నారు. బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. కడప టౌన్ నందు రోడ్డులపై ఎక్కడబడితే అక్కడ వాహనాలను పార్క్ చేసి ప్రజలకు అసౌకర్యం... వాహనాల రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా ఫైన్స్ విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప టౌన్ డీఎస్పీ ఏ వేంకటేశ్వరులు, సి.ఐ డి కె జావీద్, యస్.ఐ యు.వై జయరాములు మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.